This Question Paper contains 7 printed pages. **22T (A)**

# SOCIAL STUDIES, Paper-II

**(Telugu Version)**

Parts A and B

**Time : 2½ Hours** **Maximum Marks : 50**

***Instructions :***

1. *Answer the questions under* ***Part 'A'*** *on a separate answer book.*
2. *Write the answers to the questions under* ***Part 'B'*** *on the question paper itself and attach it to the answer book of* ***Part 'A'***.
3. *Attach the given outline Map of World with the answer book of* ***Part 'A'***.

---

## Part – A

***Time : 2 Hours*** ***Marks : 35***

### SECTION I

**5 × 2 = 10**

**సూచనలు :** 1) ప్రతి గ్రూపు నుండి **రెండింటికి** తక్కువ లేకుండా ఏవైనా **ఐదు** ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.


2) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

### Group - A

1. భూమిలేని రైతాంగానికీ భూమిలేని కార్మికునికీ మధ్య తేడా ఏమిటి?

2. ఈ క్రింది పటం ను పరిశీలించి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

*పటం 1 : 1942లో జపాను నియంత్రణలో ఉన్న ప్రాంతం*




a) డచ్ తూర్పు ఇండియా (డచ ఈస్ట్ ఇండియా) ను ప్రస్తుతం ఏ పేరుతో పిలుస్తున్నారు?

b) చైనా కి సంబంధించిన ఏ ప్రాంతం జపాన్ నియంత్రణలో ఉన్నది?

3. దేశ అభివృద్ధికి, స్వాతంత్ర్యానికి, స్త్రీ, పురుషులకు సమాన అవకాశాలు వాళ్ల సమాన భాగ స్వామ్యం అవసరమన్న దృక్పథంతో మీరు ఏకీభవిస్తారా?

4. ఈ క్రింది పాఠ్యభాగాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

అమెరికా, రష్యా రెండింటి దగ్గర అణ్వాయుధాలు ఉన్నాయి. అయితే అణు యుద్ధమే జరిగితే ఏ దేశము గెలవదని ఆ రెండింటికే తెలుసు అయినప్పటికీ అవి సైనిక, కీలక ఒప్పందాలు కుదుర్చు కోసాగాయి. 1949 లో అమెరికా తన మైత్రిని ఉత్తర అట్లాంటికా సంధి వ్యవస్థ (నాటో) అన్న దానిద్వారా బలపరుచుకుంది. దీనికి ప్రతి చర్యగా కమ్యూనిస్టు దేశాలు వార్సా ఒప్పందం కుదుర్చుకున్నాయి. అమెరికా వివిధ ప్రాంతాలలో మిలటరీ మిత్రత్వ ఒప్పందాలైన – సౌత ఈస్ట్ ఏసియన్ ట్రిటీ ఆర్గనైజేషన్ (సీటో), సెంట్రల్ ట్రిటీ ఆర్గనైజేషన్ (సెన్‌టో) లను కుదుర్చుకుంది.

a) నాటో కి ప్రతిచర్యగా కమ్యూనిస్టు దేశాలు ఏర్పాటు చేసుకున్న ఒప్పందం ఏది?

b) అమెరికా ఏర్పాటు చేసుకున్న మిలటరీ, మిత్రత్వ ఒప్పందాలు ఏవి?

## Group - B

5. భారత దేశంలో ఇటీవల ఏర్పడిన కొత్త రాష్ట్రాలు ఏవి? అవి ఎప్పుడు ఏర్పడ్డాయి.

6. క్రింది పాఠ్య భాగాన్ని చదివి, ప్రశ్నకు జవాబు వ్రాయండి.

దీనితో ప్రజాస్వామ్యం లేకుండా పోయింది. దేశంలో శాంతి భద్రతలకు అవసరమంటూ ప్రభుత్వం అనేక అణిచి వేత చర్యలకు పాల్పడింది. అనేక ప్రాథమిక హక్కులను నిలిపి వేశారు. ఏకారణం లేకుండా అరెస్టు చెయ్యటం, హింసించటం, పౌరహక్కులకు భంగం కలిగించటం వంటి అనేక ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ కాలంలో ధరల నియంత్రణ, నల్ల బజారు, వెట్టి చాకిరీలకు వ్యతిరేకంగా సాగే ఉద్యమాలను ప్రజలు స్వాగతించారు అయితే ఇదే కాలం లో చేపట్టిన మురికి వాడల తొలగింపు జనాభా నియంత్రణ పేరుతో బల వంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించటం వంటి కార్యక్రమాలు ప్రజల కోపానికి కారణ మయ్యాయి. అయితే పౌర హక్కులు లేనందు వల్ల ప్రజలు తమ అసంతృప్తిని వెల్లడి చేసే మార్గాలు లేక పోయాయి. దాంతో దిద్దుబాటు చర్యలు చేపట్టే అవకాశం ప్రభుత్వానికి లేకుండా పోయింది.

Q. అత్యవసర పరిస్థితిలో ఏ విధమైన మార్పులు వచ్చాయి?

7. ఈ క్రింది పట్టికను పరిశీలించి, ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

| | |
|---|---|
| రాజీవ గాంధీ హత్య, పి. వి. నరసింహారావు ప్రధానమంత్రి గా కాంగ్రెస్ ప్రభుత్వం | 1991 |
| ఆర్థిక సరళీకరణ విధానాలు | 1990 |
| బాబ్రి మస్జిద్ కూల్చివేత | 1992 |
| దేవెగౌడ, ఐ.కె. గుజ్రాల్ లు ప్రధాన మంత్రులు గా నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం | 1996 |
| ఎ. బి. వాజ్‌పేయి నేతృత్వం లో ఎన్ డి ఏ ప్రభుత్వం | 1998 |

a) 1996 ఎన్నికలలో ఏ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది?

b) పై పట్టికలోని సంకీర్ణ ప్రభుత్వాలు ఏవి?

8. న్యాయ సేవల సంస్థ ద్వారా ఎవరెవరు ప్రయోజనం పొందవచ్చు.

## SECTION II

4 × 1 = 4

**సూచనలు :** 1) క్రింది ఆరు ప్రశ్నలలో ఏవేని **నాలుగు** ప్రశ్నలకు **ఒకటి లేదా రెండు** వాక్యములలో సమాధానములు వ్రాయుము.

2) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.


**9.** రెండు ధృవాల, ఏక ధృవ ప్రపంచం అన్న పదాలను వివరింపుము.

**10.** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఖచ్చితమైన అధికారాలను ఏ రకమైన రాజ్యాంగం ఇస్తుంది?

**11.** అలీనోద్యమం అనగానేమి?

**12.** పంచశీల సూత్రాల ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి?

**13.** ఈ క్రింది గ్రాఫ్ ను పరిశీలించి ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.




యుద్ధ మరణాలు, మిలియన్లలో ప్రతి వెయ్యి మందికి మరణాలు

Q. 20 వ శతాబ్దంలో ప్రతి వెయ్యిమంది లో ఎంత మంది యుద్ధాల వల్ల చని పోయారు?

**14.** శాంతి కాముకతను ఏదేశ రాజ్యాంగ ప్రవేశిక కనబరిచింది?

## SECTION III

**4 × 4 = 16**

సూచనలు : 1) ప్రతి గ్రూపు నుండి **రెండేసి** ప్రశ్నలకు తగ్గకుండా **నాలుగు** ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.


2) ప్రతి ప్రశ్నకు **నాలుగు** మార్కులు.

### Group - A

15. రష్యన్ విప్లవం ఆ సమాజంలో ఎన్నో మార్పులను తెచ్చింది. అవి ఏమిటి? వాళ్లు ఎదుర్కొన్న సవాళ్ళు ఏమిటి?

16. ఈ క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

ఆయుధ పోటీ




1880–1914 మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా–హంగరీ,
బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్‌ల సైనిక ఖర్చు

a) 1914 లో ప్రధాన శక్తుల సైనిక ఖర్చు ఎంత?

b) త్రైపాక్షిక కూటమిలోని దేశాలు ఏవి?

c) మిత్ర రాజ్యాలు అని వేటినంటారు?

d) 1880 నుండి 1914 మధ్య కాలంలో ప్రధాన రాజ్యాల సైనిక ఖర్చు ఎన్ని రెట్లు పెరిగినది.

17. చైనాలో ప్రజాస్వామ్యం ఏర్పడిన తరువాత ప్రవేశ పెట్టిన సంస్కరణలేవి?

18. 1935 చట్టం ఇచ్చిన అధికారాలకు భారతీయులు బ్రిటిష్ ప్రభుత్వం పట్ల కృతజ్ఞత భావం కలిగి ఉండాలా? మీ అభిప్రాయం తెలుపుము.

## Group - B

19. పార్లమెంటరీ తరహా ప్రభుత్వం ఏవిధంగా అధ్యక్ష తరహా ప్రభుత్వానికంటె భిన్నమైందో వివరింపుము.

20. సరళీకృత ఆర్థిక విధానాల కారణంగా భారతదేశంలోకి విదేశీ సరుకులు రావటంతో భారతీయ పారిశ్రామిక వేత్తలకు ప్రపంచ ఉత్పత్తిదారులలో పోటి పడక తప్పలేదు. దీని వల్ల విదేశీకంపెనీలు భారత దేశంలో పరిశ్రమలను నెలకొల్పి వ్యాపారాలు మొదలు పెట్టాయి. అయితే ప్రభుత్వం ప్రజలకు ఇచ్చే సబ్సిడీలలో కోత విధించడం వల్ల చౌక విదేశీ సరుకులు వెల్లు వెత్తడంతో ఇక్కడ అనేక కర్మాగారాలు మూతపడడం వల్ల సాదారణ ప్రజలు, ఎన్నో కష్టాలకు గురయ్యారు. విద్య ఆరోగ్యం, రవాణా వంటి అనేక ప్రభుత్వ సదుపాయాల ప్రవేటీకరణకు కూడా ఇది దారితీయటంలో ఈ సేవలు అందించే ప్రవేటు వ్యక్తులకు ప్రజలు పెద్ద మొత్తంతో డబ్బులు/రుసుం చెల్లించాల్సి వస్తోంది.

Q. సరళీకృత ఆర్థిక విధానాల ఫలితాల పై మీ అభిప్రాయాన్ని వ్రాయుము.

21. సామాజిక ఉద్యమాల మౌలిక అంశాలు ఏమిటి?

22. స్వాతంత్ర్యం వచ్చిన తొలి సంవత్సరాలలో సామాజిక ఆర్థిక మార్పు తీసుకు రావటానికి ఏ చర్యలు చేపట్టారు?

## SECTION IV

5 × 1 = 5

**సూచన :** మీకివ్వబడిన ప్రపంచ పటములో ఈ క్రింది వాటిని గుర్తింపుము.

23. 1) జర్మని

2) అట్లాంటిక్ మహాసముద్రం

3) ఈజిప్టు

4) వెనిజులా

5) న్యూయార్క్

లేక

1) ఇటలీ

2) భారతదేశము

3) ఎర్ర సముద్రము

4) జపాన్

5) బ్రెజిల్

This Question Paper contains 4 printed pages. **22T (B)**

# SOCIAL STUDIES, Paper-II

**(Telugu Version)**

Parts A and B

**Time : 2½ Hours** **Maximum Marks : 50**

## Part - B

Attach **Part 'B'** question paper to the main answer book of **Part 'A'**.

***Time : 30 Minutes*** ***Marks : 15***

**సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు ½ మార్కు.
3. సమాధానాలను ప్రశ్న పత్రంలోనే వ్రాయవలెను.
4. దిద్దబడిన మరియు చెరిపివేసి రాయబడిన సమాధానములకు మార్కులు ఇవ్వబడవు.

I. ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానమును ఎన్నుకొని దానిని సూచించు అక్షరమును (ABCD) బ్రాకెట్లలో పెద్ద అక్షరములో (Capital Letters) వ్రాయండి. **20 x ½ = 10**

1. మిత్ర రాజ్య కూటమి లో సభ్య దేశం కానిది. [ ]

   (A) ఫ్రాన్స్ (B) రష్యా

   (C) జర్మనీ (D) బ్రిటన్

2. హిట్లర్ పోలెండ్ ను ఆక్రమించిన సంవత్సరం ................ [ ]

   (A) 1939 (B) 1940

   (C) 1945 (D) 1950

3. వియత్నాం వీరి నియంత్రణ లో ఉండేది. [ ]

   (A) జర్మనీ (B) ఫ్రాన్స్

   (C) ఇటలీ (D) డచ్

4. 1917 లో రష్యా లో ఏర్పడిన మొదటి విప్లవం ................ [ ]

   (A) ఆగస్టు విప్లవం (B) ఫిబ్రవరి విప్లవం

   (C) అక్టోబరు విప్లవం (D) డిసెంబరు విప్లవం

5. జర్మనీ లో పార్లమెంటును ......... అంటారు. [ ]

(A) డ్యూమా (B) రిచ్‌స్టాగ్

(C) డైట్ (D) కాంగ్రెస్

6. ఈ క్రింది వానిలో సన్-యెట్-సేన్ కి సంబంధించనది ఏది? [ ]

(A) జాతీయతావాదం (B) ప్రజాస్వామ్యం

(C) సామ్యవాదం (D) లౌకికతత్వం

7. 'తెభాగ' ఉద్యమానికి నేతృత్వం వహించినది ............... [ ]

(A) కాంగ్రెస్ (B) కిసాన్ సభ

(C) RSS (D) ముస్లిం లీగ్

8. భారత్, పాకిస్తాన్ ల మధ్య మొదటి సారి యుద్ధం జరిగిన సంవత్సరము ............... [ ]

(A) 1962 (B) 1947

(C) 1971 (D) 1991

9. అంతర్జాతీయ న్యాయస్థానం ఉన్న నగరం ............... [ ]

(A) హేగ్ (B) న్యూయార్క్

(C) పారిస్ (D) జెనీవా

10. వీటో అధికారం ఈ దేశాలకు ఉంది? [ ]

(A) భద్రతా మండలి లోని అన్ని సభ్యదేశాలకు

(B) భద్రతా మండలి లోని శాశ్వత సభ్యదేశాలకు

(C) భద్రతా మండలిలోని తాత్కాలిక సభ్యదేశాలకు

(D) ఐక్యరాజ్య సమితిలోని అన్ని సభ్యదేశాలకు

11. తూర్పు పాకిస్తాన్ గా పిలువబడిన దేశం. [ ]

(A) భూటాన్ (B) బర్మా

(C) బహ్రెయిన్ (D) బంగ్లాదేశ్

12. సామాజిక ఇంజనీరింగ్ సాధనలో ఒక ముఖ్యమైన అంశం. [ ]

(A) అల్పసంఖ్యాక వర్గాల హక్కులు (B) ప్రాథమిక హక్కులు

(C) ప్రాథమిక విధులు (D) సమాచార హక్కు

13. రాజ్యాంగంలోని కొన్ని అంశాలను ఎట్టి పరిస్థితులలోను సవరించటానికి వీలు లేదని తీర్పు యిచ్చిన కేసు. [ ]

(A) షాబానో కేసు (B) కేశవానందభారతి కేసు

(C) గోలక్‌నాథ్ కేసు (D) 42 వ రాజ్యాంగ సవరణ

14. 1971 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ నినాదం ................ [ ]

(A) జై జవాన్ (B) జై కిసాన్

(C) జై హింద్ (D) గరీబీ హఠావో

15. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అనుసంధాన భాష ................ [ ]

(A) తెలుగు (B) సంస్కృతం

(C) ఇంగ్లీషు (D) హిందీ

16. ఏ రాష్ట్ర ప్రభుత్వం 'ఆపరేషన్ బర్గా'ను చేపట్టింది? [ ]

(A) పంజాబు (B) హర్యానా

(C) పశ్చిమ బెంగాల్ (D) కేరళ

17. మండల్ కమిషన్ O.B.C. వారికి ఎంత శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సిఫార్సు చేసింది. [ ]

(A) 31% (B) 40%

(C) 25% (D) 27%

18. సైలెంట్ వ్యాలీ ఇక్కడ కలదు ................ [ ]

(A) పశ్చిమ కనుములు (B) తూర్పు కనుములు

(C) వింధ్య పర్వతాలు (D) నీలగిరి కొండలు

19. మైరా పైబి ఉద్యమంలో మహిళల ఆయుధాలు ............... [ ]

(A) కాగడాలు (B) తుపాకులు

(C) ఈటెలు (D) గొడ్డళ్లు

20. ఏ రకమైన సమాచారం ప్రజలకు అందుబాటు లో వుంచుటలో మినహాయింపువుంది [ ]

(A) సంస్థ వివరాలు, విధులు, బాధ్యతలు

(B) సంస్థ లోని అధికారులు, ఉద్యోగస్తుల అధికారాలు, విధులు

(C) సబ్సిడీ పథకాల అమలు విధానం, దానికి కేటాయించిన నిధులు

(D) వ్యక్తి జీవితానికి, భౌతిక భద్రతకు భంగం కలిగించే సమాచారం

II. ఈ క్రింది ఖాళీలను పూరించండి. ప్రతి ప్రశ్నకు ½ మార్కు. 5 x ½ = 2½

21. చరిత్ర కారుడైన ఎరిక్ హాబ్స్ 20 వ శతాబ్దాన్ని ............................. యుగంగా పేర్కొన్నారు.

22. USSR ఏర్పడిన సంవత్సరము ...................................................................

23. సుయజ్ కాలువ ను జాతీయకరణ చేసిన వారు ....................................................

24. క్యాబినెట్ మిషన్ భారత దేశానికి వచ్చిన సంవత్సరము ............................................

25. NATO ను విస్తరింపుము ...................................................................

III. ఈ క్రింది వానిని జతపరచండి. ప్రతి ప్రశ్నకు ½ మార్కు. 5 x ½ = 2½

| *Group 'A'* | | *Group 'B'* |
|---|---|---|
| 26. ఆపరేషన్ బ్లూస్టార్ | [ ] | (A) 1951 |
| 27. UNO | [ ] | (B) 1952 |
| 28. మొదటి సార్వత్రిక ఎన్నికలు | [ ] | (C) 1978 |
| 29. మొదటి పంచవర్ష ప్రణాళిక | [ ] | (D) 1984 |
| 30. సమాచార హక్కు చట్టం | [ ] | (E) 2005 |
| | | (F) 2006 |
| | | (G) 1945 |